
శ్రీనాథుని పద్యరత్నములు



శ్రీనాథకృత గ్రంథములగు శృంగార నైషధము, కాశీఖండము,
భీమఖండము, హరవిలాసము, శివరాత్రి మహాత్మ్యము,
క్రీడాభిరామము, చాటువులు మున్నగు గ్రంథముల
నుండి యేర్చి కూర్చిన పద్య రత్నములు.

సంగ్రహీతము
మద్దూరి శ్రీరామమూర్తి కవి.


ప్రకాశకులు
యస్. అప్పలస్వామి అండ్ సన్సు,
పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు,
రాజమండ్రి.

1948

కాపీరైటు] వెల 1-0-0

విషయసూచిక





పీఠిక



కవిసార్వభౌమ బిరుదాంకితుఁడు శ్రీనాథ కవిపుంగవుఁడు పదిహేనవ శతాబ్దాదిని యుండెను. ఇతఁడు తన హరవిలాసములో కృతిభర్త దన్నీరీతిగా దన్ను కావ్య మొక్కటి రచించి తన కంకితము సేయవలసినదిగా గోరి యున్నట్లు జెప్పియున్నాఁడు.

సీ. కమల నాభుని పౌత్రు ♦ కవితా మహారాజ్య
భద్రాసనా రూఢు ♦ పరమ పుణ్యుఁ
బౌత్రు నాపస్తంబ ♦ సూత్రు భారద్వాజ
గోత్రు సజ్జన మిత్రు ♦ గులపవిత్రు
భీమాంబికా మార ♦ యామాత్య నందను
నఖిల పురాణ వి ♦ ద్యా ప్రవీణు
నధ్వర్యు వేద శా ♦ ఖా తిథి నిష్ణాతు
నంధ్ర భాషానేష ♦ దాబ్జభవుని
నుభయ భాషా కవిత్వ ప్ర ♦ యోగ కుశలు
బాల సఖు గారవించి తా ♦ త్పర్య మొప్ప
నవని దేవయ త్రిపురారి ♦ యతిరాజు
హిత మిత్రోక్తులు వెలయుంగ ♦ నిట్టులనియె.

గీ. ఆగమ జ్ఞాన నిధివి త । త్త్వార్థఖనివి
బహు పురాణజ్ఞుఁడవు శుభ । భవ్యమతివి
బాలసఖుఁడవు శైవ ప్ర । బంధ మొకటి
యవధరింపుము నాపేర । నంకితముగ.

పై పద్యముల వలన నీతఁడు ఆపస్తంభ సూత్రుఁడనియు, భారద్వాజ గోత్రుఁడనియు, భీమాంబా మారయామాత్యులకు పుత్రుఁ

డనియు నీతని తాత కమలనాభామాత్యుఁడనియు తెలియుచున్నది. ఈతని భీమఖండములోని యీ క్రింది పద్యముల వలన నీతడు పాక నాటి నియోగి బ్రాహ్మణ వంశీయుఁడనుట విదిత మగుచున్నది.

పాకనాటి వాఁడవు । బాంధవుఁడవు
కమలనాభుని మనుమఁడ । వమలమతివి.

ఈతఁడు తన గ్రంథములలో నెందును తన తండ్రి యొక్క పాండిత్య మెట్టిదో తెలిపి యుండలేదు కాని భీమేశ్వర పురాణములో

మ. కనకక్ష్మాధర ధీర వారధి తటీ ♦ కాల్పట్టణా ధీశ్వరుఁ
ఘనునిఁ బద్మపురాణ సంగ్రహ కళా ♦ కావ్యప్రబంధాధిపుఁ
వినమత్కాకతి సార్వభౌముఁ గవితా ♦ విద్యాధు[illegible]
యనుగుందాతఁబ్రదాత శ్రీకమలనా ♦ భామాత్యచూడామణిఁ.

అని తన తాతయగు కమల నాభామాత్యుని గూర్చి వ్రాసి యున్నాడు ఇంతేగాక తన తాతయగు కమల నాభామాత్యుడు కాల్పట్టణా ధీశుడయి యుండెనని కూడ వ్రాసి యుండుటచే నీతడు కూడ యా పట్టణముననే యుండి యుండవచ్చునని తలంచుటకు నవకాశము గలుగు చున్నది. కాని సముద్రతీరమున నున్న కాల్పట్టణ మేదియో నిర్ణయించుటకు దగిన యాధారములు గాన్పింపవు.

ఈతని జనన కాలమును గూర్చి పెక్కురు విమర్శకులు పెక్కు విధములుగా వ్రాసి యుండిరి. కొందరీతడు 1375 సం॥ ప్రాంతమున జన్మించి 1430 ప్రాంతము వరకు జీవించియుండెనని నిర్ణయించు చున్నారు.

ఈతఁడు హర విలాసములో

చ. హరి హర రాఫిరోజి స ♦ హానురతానగజాది సాదిభూ
వరులు నిజప్రభావ మభివర్ణన ♦ సేయ గుమార గిర్య ధీ

శ్వరుని వసంత వైభవము సర్వము ♦ నొక్కఁడ నిర్వహించుమా
తిరుమల నాథసెట్టికి ధీగుణ ♦ భట్టికిని నెవ్వఁడీడగున్.

అని తిరుమల నాథుని గూర్చి వ్రాసియున్నాఁడు. ఈ తిరుమల నాథుఁడు హరవిలాస కృతిభర్తయైన తిప్పయ సెట్టికి సోదరుఁడై యున్నాఁడు. కావున హరవిలాసము సుమారు 1400 సం॥ ప్రాంతమున రచింపబడి యుండవచ్చునని తలంప వలసి యున్నది. మరియు నీతఁడు పదునాల్గవశతాబ్దాంత్యమును జన్మించి యుండునని తలంచుటకు గూడ పై పద్యమొక యాధార మగుచున్నది.

(ఈతని జనన కాలమును గూర్చియు జనన ప్రదేశమును గూర్చియు పలువురు వాదోప వాదములను సలిపి యున్నారు. నేటికిని విమర్శకులా విషయములను గూర్చి వాదోప వాదములను జరుప సంసిద్ధులై యున్నారు. కాన వాదములకొక్క నమస్కారము) ఇంక నీతఁడు రచించిన గ్రంథము లేవి? యను విషయమును గూర్చి యాలోచింతము. ఈతఁడు కాశీఖండము యొక్క యవతారిక యందు దాను రచించిన గ్రంథములను గూర్చి యిట్లు పేర్కొని యున్నాఁడు.

సీ. చిన్నారి పొన్నారి ♦ చిరుత ప్రాయము నాఁడు
రచియించితి మరుత్త ♦ రాట్చరిత్ర
నూనూఁగు మీసాల ♦ నూత్న యౌవనమున
శాలివాహన సప్త ♦ శతి నుడివితి
సంతరించితి నిండు ♦ జవ్వనంబున యందు
హర్షనైషధ కావ్య ♦ మాంధ్ర భాష
ప్రౌఢ నిర్భర వయః ♦ పరిపాకమున గొని
యాడితి భీమనా ♦ యకుని మహిమ

గీ. ప్రాయమింతకు మిగుల నై ♦ వాల కుండ
గాశికా ఖండమను మహా ♦ గ్రంథమేను
దెనుగు చేసెఁ గర్ణాట ♦ దేశ కటక
పద్మ వనహేళి శ్రీనాథ ♦ భట్టసు కవి.

ఈతడీ పద్యమున పేర్కొనిన గ్రంథములు, మరుత్తరాట్చరిత్ర శాశీఖండము ఈగ్రంథములనే గాక మఱికొన్ని గ్రంథములను గూడ రచించి సింగనామాత్యుని యన్నయగు ప్రగడయ్యాకు నంకితమిచ్చి యున్నాడని యీక్రింది పద్యమువలన దెలియవచ్చుచున్నది.

క. జగము నుతింపఁ జెప్పితి
ప్రెగడయ్యకు నాయనుంగు ♦ పెద్దలఁ గృతుల్
నిగమార్థ సార సంగ్రహ
మగునా యారాధ్య చరిత మాదిగఁ బెక్కుల్.

పై గ్రంథములనే గాక యీతఁడు హరవిలాసము, శివరాత్రి మాహాత్మ్యముఁ పల్నాటి వీరచరిత్రమువున్నగు వానిని రచించియుండెను. మరియు నీతఁడే క్రీడాభిరామ మనుగ్రంథమునుగూడ రచించి వినుకొండ వల్లభామాత్యు కృతికర్తను గావించెనని ప్రతీతి గలదు. రతిశాభిలాష మను నొక చిన్నహొత్తము గూడ శ్రీనాథ విరచితమని పెట్టిలక్ష్మీ నరశింహముగారు ప్రకటించి యున్నారు.

ఈతఁడు బాల్యమునుండియు గ్రంథములనురచించియాగ్రంథముల నెవ్వరికో యంకిత మొసఁగి యాతడొసంగిన బహుమానముతో జీవ యాత్ర సాగించువాడైనట్లు జూపట్టుచున్నది. ఈతడు తన కృతుల నితరుల కంకిత మొసఁగుటయే గాక తనకు బావమరిదియగు బమ్మెర పోతనామాత్యుని గూడ భాగవత మేనరపాలునకో యంకిత మీయ వలసినదని ప్రోత్సహించినట్లు వాడుక.

క. కమ్మని గ్రంథం బొక్కటి
యిమ్మగనే నృపతికైన కృతి యిచ్చినచో
గొమ్మని యియ్యరె వియ్యా
రిమ్మహి దున్నంగనేల ? యిట్టి మహాత్ముల్.

ఈ విధమున పోతనామాత్యునకును యీతనికిని జాలవరకు ప్రసంగము జరిగినట్లును కట్టకడపట పోతన తన భాగవతమును నరాంకితము జేయకుండె ననియు ననుశ్రుతముగా వచ్చు కథల వలన దెలియవచ్చు చున్నది. ఈ కథల నెరుంగగోరువారు నాచే రచింప బడిన శ్రీనాథకవి చరిత్రమును దిలకింప వలయును.

ఈతఁడు తన పాండిత్య ప్రకర్ష చేనప్పటిలో మిగుల నుచ్చస్థితిలో నున్న కొండవీఁడు రాజమహేంద్రవరము పరిపాలించెడి రెడ్డివంశ రాజుల యాస్థాన కవియై రెడ్డి భూపాలురకును, భూపాలుని యాస్థానమందలి మంత్రులకును యంకిత మొసంగియుండెను. ఈ క్రింద నీతఁడు రచించిన గ్రంథములలో నేది యెవ్వని కంకితము జేయబడినదో దెలియఁజేయు చున్నాను.

గ్రంథము	కృతిభర్త
నైషధము	మామిడి సింగన్న
భీమఖండము	బెండపూడి యన్నయ
కాశీఖండము	వీరభద్రారెడ్డి
హరవిలాసము	తిప్పయశెట్టి
శివరాత్రి మాహాత్మ్యము	
ఆరాధ్యచరిత్ర	ప్రెగడయ్యకు
మరుత్తరాట్చరిత్ర	ఈగ్రంథమిపుడు నామమాత్రావశిష్టమై యున్నది.
శాలివాహన సప్తశతి	డిటో

ఈతఁడు రెడ్డిప్రభుత్వము అస్తవ్యస్తమైన పిదప నుండియు ... సాటిలేని గౌరవము తోడను, సింహాసనముల తోడను పేరుప్రఖ్యాతుల నార్జించుచుండువాఁడు. మరియు నీతఁడు వీరభద్రారెడ్డి మున్నగు వారలచే ... సింహాచలము, శ్రీరంగము మున్నగు పుణ్యస్థలములను సందర్శించి నేగి యుండెను. ఈ విషయ మాతఁడు జెప్పిన చాటువుల వలన నిట్టి యిట్టి గోచరించును. ఈతని చాటువులలో నెక్కుడు పద్యములు పలనాటిసీమను గూర్చి చెప్పినవై యుండుటచే నీతఁడు తరచు నాపలనాటిసీమ కరుగుచుండు వాఁడని తలంప వలసి యున్నది. (ఈతఁడు పలనాటిసీమపై జెప్పిన పద్యములన్నియును గ్రంథాంతమున నీయఁబడెను.)

ఈతఁడు తానెంతటి భోగముల నొంది యుండెనో యీ క్రింది పద్యముల వలన దెల్లమగుచున్నది.

సీ. దీనార టంకాల ◊ తీర్థ మాడించితి
 దక్షిణాధీశు ము ◊ త్యాల శాల
పలుకు తోడయి నాంధ్ర ◊ భాషా మహాకావ్య
 నైషధ గ్రంథ సం ◊ దర్భమునకు
బగుల గొట్టించి తు ◊ ద్భట వివాద ప్రౌఢి
 గౌడడిండిమ భట్టు ◊ కంచుఢక్క
చంద్రభూషణ క్రియా ◊ శక్తి రాయల యొద్ద
 బాదు కొల్పితి సార్వ ◊ భౌము బిరుదు

గీ. మెటుల మెప్పించెదో నన్ను ◊ నింక మీఁద
రావుసింగ మహీపాలు ◊ దీపశాలు
నిండు కొలువున నెలకొని ◊ యుండి నీవు
సరస సద్గుణ నికురంబ ◊ శారదాంబ.

సీ. కాశికా విశ్వేశు ◊ గలిసె వీరారెడ్డి
రత్నాంబరములే ◊ రాయ డిచ్చు
రంభ గూడె తెనుంగు ◊ రాయ రాహుత్తుండు
కస్తూరికే రాజు ◊ ప్రస్తుతింతు
స్వర్గస్థుడయ్యె వి ◊ స్సన మంత్రి మఱి హేమ
పాత్రాన్న మెవ్వని ◊ పంక్తి గలుగు
కైలాస గిరిపండె ◊ మైలారు విభుడేగ
దిన వెచ్చమే రాజు ◊ తీర్పగలడు
భాస్కరుడు మున్నె దేవుని ◊ పాలిగలిగె
కలియుగంబున నిక నుండ ◊ కష్టమనుచు
ద్విజ కవివరు గుండె ఘుల్లు ◊ దిగ్గురనగ
నరుగుచున్నాడు శ్రీనాథు ◊ డమర పురికి.

కర్ణాట దేశాధీశ్వరుండగు తెనుంగు రాయుండు యాతనికి కస్తూరి మున్నగు సుగంధ ద్రవ్యములను ధనమును యొసంగి యాదరించు చుండు వాడనుట కీ పద్యములు నిదర్శనములుగా నున్నవి.

[illegible] స్ఫాటిక రత్న ఘటిత మంచి ◊ ద్రాక్షిప్త కల్యాణ ఘుం
టా టంగార విలుంఠ లుంఠిత మహా ◊ స్మర్తాహిత క్షోణిభృ
త్కోటీరాంకిత కుంభి నీదరస ము ◊ త్కూటాట విఘ్నాట క
ర్ణాటాంధ్రాధిప సాంప రాయుని ◊ దెలుంగా నీకు బ్రహ్మాయువౌ.

శా. అత్యాశ్చర్యంబుగ సాంపరాయుని ◊ తెలుంగా ధీర కస్తూరికా
బిక్షా దానము సేయరా సుకవి రా ◊ డ్బృందారక శ్రేణికిం
ద్రాక్షారామ చళుక్య భీమవర గం ◊ ధర్వాప్సరో భామినీ
వక్షోజద్వయ కుంభి కుంభములపై ◊ వాసించు తద్వాసనల్.

మరియు నీతఁడు కర్ణాటాధీశ్వరుండైన ప్రౌఢ దేవరాయలను సందర్శింప నేగిన సందర్భములో నీతఁడు రాయల యొద్దకు పంపిన పద్యము గూడ నీతని పాండిత్య ప్రకర్ష మెట్టిదో తెలుపు చున్నది.

సీ. డంబు సూపి ధరా త ◆ లంబుపై దిరుగాడు
    కవి మీఁద నేగాని ◆ కవచ మేయ
దుష్ప్రయోగంబుల ◆ దొరకొని చెప్పెడు
    కవి శిరస్సున గాని ◆ కాలు సాప
సంగీత సాహిత్య ◆ సరస విద్యలు చేర్చు
    కవుల బొమ్మలు గాని ◆ కాల్చి విడువ
చదివి చెప్పగ నేర్చి ◆ సభయందు విలసిల్లు
    కవినోరు గాని వ్ర ◆ క్కలుగ దన్న
దంట కవులకు బలువైన ◆ యింటి మగఁడ
కవుల వాదంబు విన వేడ్క ◆ గల్గెనేని
నన్ను బిలిపింపు మాస్థాన ◆ సన్నిధికిని
లక్షణోపేంద్ర ప్రౌఢ రా ◆ యక్షితీంద్ర.

ప్రౌఢ రాయలను సందర్శింప నేగి యాతనిని మెప్పించి యాతని కిట్లనియెను.

మ. జననాథోత్తమ దేవరాయ నృపతీ ◆ చక్రేశ శ్రీవత్సలాం
    ఛన సంకాశ మహా ప్రభావ హరి ◆ దీక్షా దక్ష నాబాహుటీకికా
    నృప స్తోత్ర సముద్భవంబయిన వా ◆ గ్దోషంబు శాంతంబుగా
    గనక స్నానము చేసి కాక పొగడం ◆ గా శక్యమే దేవరన్.

శ్రీనాథుఁడు కోరినట్టుగా ప్రౌఢ దేవరాయల సభయందు కనక స్నానము జరిగినది. అందులకు సంతసించి శ్రీనాథుడీ క్రింది పద్యమును చెప్పి యుండెను.

శా. జోటీభారతి యొక్కటిన్ మెఱయుమీ ◊ చోద్యంబుగా నేను
కర్ణాటాధీశ్వరు ప్రౌఢదేవనృపతిన్ ◊ నాశీర ధాటీ చమూ
కోటీ ఘోటక ధట్టికా ఘుటఘటా ◊ ఘట్టాక సంఘట్టన
స్ఫాటీ ధూత ధరా జపుష్పలికి తాం ◊ భాటీకఁ బ్రవేశించెదన్.

శ్రీనాథుని శీలము

శ్రీనాథుడు దన స్వానుభవముల నన్నిటికి లోకమునకు జక్కఁగా జాటి యున్నాఁడనుట కీ క్రిందిపద్యములు నిదర్శనములుగా నున్నవి.

శా. కుల్లా యుంచితి గోకజుట్టితి మహా ◊ కూర్పాసముం దొడ్గితిన్
వెల్లుల్లిందిల పిష్టమున్ మెసవితిన్ ◊ విశ్వస్త వడ్డింపగాఁ
జల్లా యంబలి ద్రావితిన్ రుచుల దో ◊ సంబంచు బోనాడితిన్
తల్లీ కన్నడ రాజ్యలక్ష్మి దయ లే ◊ దా నేను శ్రీనాథుడన్.

ఉ. ఫుల్ల సరోజ నేత్రి యల ◊ పూతన చన్నుల చేదు ద్రావి నా
డల్ల దవాగ్ని మ్రింగితి న ◊ టంచును నిక్కెద వేల తింత్రిణీ
పల్లవ యుక్తమై యుడుకు ◊ బచ్చలి శాకము జొన్నకూటితో
మెల్లన యొక్క ముద్ద దిగ ◊ మ్రింగుము నీపస కాననయ్యెడున్.

మ. కవితల్ సెప్పిన పాడ నేర్చిన వృథా ◊ కష్టంబెయీ భోగవుం
జవరాండ్రే కద భాగ్యశాలినులు పుం ◊ వం బేల పోకార్చినా
నవనంగా సొగసిచ్చి మేల్ యువతి వే ◊ షంబిచ్చి పుట్టింతుతే
నెవరుం మెచ్చి ధనంబులిచ్చెదరుగా ◊ దే పాపపుం దైవమా.

ఈతఁడు తన యనుభవములను గూర్చి చెప్పుట కిష్టపడి పద్య రూపమున జెప్పియుండెను. అందుల కీక్రింది పద్యములు నిదర్శనము.

క. గరళము మింగితి నంచుఁ
బర హార గర్వింప బోకు ◆ పో పో పో నీ
బిరుదింక గాన నయ్యెడి
మెరసెడి కేనాటి జొన్న ◆ మెతుకులు దినుమా.

చ. గొరియల మేకపోతులను ◆ గొమ్ము పొట్ళ్ళను గావు గొనుచు నీ
వరయఁగ సందెకాడ దగ ◆ వత్తువటంచు వేచి చిరంబు
వరమిడి పోయినట్టి తిల ◆ ఘాతకురాలి సదీయ........
పెరుకగ లేవు నీవునొక ◆ భీకరమూర్తివై కాళి కేశ్వరీ.

ఉ. మూతిని ముట్టగా వెరతు ◆ ముద్దకు ముద్దకు కూటి లోపలన్
బాతిక పాలు సైకతము ◆ పచ్చడి కొంచము నూదిరంత్యముల్
ముతె మటన్న లేదుమరి ◆ సున్నము కన్నను సుతినన్నవిూ
రాతిరి భోజనము ◆ రాత్రికినైనను వద్దు దైవమా.

ఆ. వె. పూర్వమందు విషము ◆ పుచ్చుకొన్నానని
గర్వపడిద వేల ◆ కాల కంఠ
కొండ వీటిసీమ ◆ బండు జొన్నకూడు
దిన్న నీదు బయసి ◆ తేట పడును.

మరియు నీతఁడు కంచి, శ్రీరంగము సింహాచలము మున్నగు పుణ్యస్థలంబుల కేగి నప్పుడచ్చటి కరుదెంచిన యాంగనల నెక్కుడుగా వర్ణించి నట్లీతని చాటుపద్యముల వలన దెలియవచ్చుటచే తను హార విలాసము మున్నగు యుద్గ్రంథము లందుననే యసంఖ్యములైన వర్ణనలను రచించి యుండుటచేతను నీతడు స్త్రీలోలుఁడని తలంపవలసి

వచ్చుచున్నది. ఆ కాలమున వెలసిన ప్రబంధములను అంకిత పద్యములను బరికించిన యెడల వేశ్యాప్రియులై సంచరించుట లోకతప్పుగా బరిగణింపబడ లేదనుట విశదమగుచున్నది.

శ్రీనాథుని యనుసరించినవారు

శ్రీనాథుని గ్రంథములను జదివి యాతని యందత్యంత గౌరవము గల వారలై ప్రాచీనకవులలో ననేకులు గలరు. ఆంధ్రకవితాపితామహ బిరుదాంకితుడగు యల్లసాని పెద్దనామాత్యుడును గూడ శ్రీనాథుని యనుకరించియుండెను. ఈ క్రిందిపద్యముల బరికించినచో నీవిషయము తెల్లమగును.

సీ. నలిన సంభవు వాహ ◊ నము పారువంబులు
కులము నామములు మాకు ◊ కువలయాక్షి,
చదలేటి బంగారు ◊ జలజాతంబుల తూండ్లు
భోజనంబులు మాకుఁ ◊ బువ్వుఁబోఁడి
సత్యలోకము దాఁక ◊ సకల లోకంబుల
నాట పట్టులు మాకు ◊ నబ్జవదన
మను రాకురములై ◊ మా మాటల విసంగ
నమృతాంసులు యోగ్య ◊ లనుప మాంగి
భారతీదేవి ముంజేతి ◊ పలుకు చిలుక
సముద గజయానన బ్రహ్మ ◊ వారి మాకు
వేద శాస్త్ర పురాణాది ◊ విద్యలెల్ల
దరుణి నీ యాన ఘంటాప ◊ థంబు మాకు.

ఇట్లు శ్రీనాథుడు హంసచే దమయంతికి దన కుల, గోత్రాదికములను జెప్పించెను. ఇట్టిదే యగు సందర్భమున పెద్దనామాత్యుడు వరూధినిచే ప్రవరున కిట్లు జెప్పించి యున్నాడు.

సీ. చిన్ని చిన్నెల కండు ◊ వెన్నదన్ని సుధాప్డు
బొడమిన చెలువతో ◊ ఋక్కులమాకు
రహిఁ బుట్టి జంత్రోగా ◊ గ్రామముల దాల్తరగించు
విమల గాంధర్వంబు ◊ విద్యమాకు
ననవిల్తు శాస్త్రంపు ◊ మినుకు లానర్తించు
పసి వెన్నతో బె ◊ ట్టినది మాకు
హయమేధ రాజసూ ◊ యములనఁ బేర్పడ్డ
సవన తంత్రంబులు ◊ కువలు మాకు
గగన కనగ సీమ గలన్ని ◊ తీర్థముల నీడఁ
బచ్చ రాచట్టుగవి రచ్చ ◊ పట్టు మాకు
బద్మసంభవ వైకుంఠ ◊ భర్గసభలు
సాము గరిడీలు మాకు గో ◊ త్రామరేంద్ర.

ఉ. వానిప్రశంస సేయఁదగు ◊ వాఁడు కృతార్థతపుంతు [illegible]
నీ నిఖిలంబు పావన మ ◊ హీన కృపా విభవం బెలర్చు నె
వ్వాని గృహాంగణంబునకు ◊ వచ్చిన శ్రోత్రియజంబు లంటునో
మానిత పాదయుగ్మ కమ ◊ మట్టు బ్రహ్మల్ల సరోజధామములు.

అను నైషధ మందలి పద్యమునుగాంచి మనుచరిత్రలో నారయసగు
పెద్దనామాత్యుడు—

ఉ. వానిదిభాగ్య వైభవము ◊ వానిదిపుణ్య విశేష మెన్నఁగా
వానిది ధన్య జీవనము ◊ వానిదె జన్మము వేయు నేటికి
న్వాని గృహాంతరంబున భ ◊ వాదృశ యోగి జనంబు పావన
స్నాన విధాన్న పానముల ◊ సంతస మొందుచు నిచ్చలున్.

ఇట్టి వనేకములు మనుచరిత్రమునుండి చూపవచ్చును.

రామరాజ భూషణుడు కూడ వసుచరిత్రమున గూడ శ్రీనాథుననుస రించి యున్నాడు. పై శ్లోకము సంస్కృత పద్యమును రామ రాజ భూషణుని వసుచరిత్ర సంస్కృత పద్యమును పరిశీలనగా నిందు బొందు పరచు చున్నాను.

క. రమణీ నితంబ చక్రా
భ్రమణంబునఁ జిత్రఁ దిరిగి పడఁగొరరిరు భూ
రమణుని చూపు పరిష్వం
గ మొనర్చెఁ దూరు కదళీ స్తంభములనే. (వసు. 2)

ఉ. ఆమను జేంద్రు చూపు తిల ✧ కాంచితమై నెరదీవి చల్లునా
నాకుమ ఖంబున న్నెరయ ✧ వ్రాలుచు హాసమరంద చిక్కణాం
గ కపోలఫల ✧ చెల్వొంది ...
వేసవి భాగయాత్రగాన ✧ నిక్కు జెక్కులతో వగలందసూల్.

మ. దమయంతీ స్తనకుంభ విభ్రమమును బొందం గోరుటకా ...
... గావింపు చిన్నోముల్ ... నానాగంధ ...
వములర్ గోపాదమూంచరింపగ గదుం బక్వంబులై యున్నదా
డిమముల్ నూచిన్నపాలకుండు మదిబొటించు ...
... నె పద్యము—

మ. అని నీలాలక కంటె చిల్క భవ దీ... ...
వలరం గోరి విపక్వదాడిమ ఫలవ్యాళి ...
జ్వాలనా పాజ్మఖమై తపంబు సవరింపని ... చ్చుటిన్
దలక్రిం దైన నూన వాఙ్మహా ... ...సికేన్.

మరియు పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు కూడ శ్రీనాథుని యనుస రించెనని తోచుచున్నది. పై పద్యములోని యీ క్రింది పద్యమును గమనించుడు.

సీ. పాటించి కొలువు మీ ◊ భవన దైవతములు
సవతుల గొని కూడు ◊ సఖులఁబోలె
నారాధనము సేయు ◊ నత్తమామల నెప్డును
బరిజనంబుల మీఁద ◊ గరుణ గల్గు
మలుగకు కోపించి ◊ కెప్డు నాథుని తోడ
మదిలోన నుబ్బకు ◊ మన్ననలకు
దోడి కోడండ్రతో ◊ గూడి మాటి చరింప
దాసీజనము బ్రోవు ◊ తల్లికరణి

గీ. బ్రాహ్మణుల యందు గురులయందు ◊ బుధులయందు
భక్తి విశ్వాస సౌహార్ద ◊ పరత నెరపు
భవపతి దేవతా బార ◊ పరమ పుణ్య
ధర్మమే మర కుండుమీ ◊ తల్లి కాన.

పినవీరభద్రుఁడు శకుంతలా పరిణయమందు శకుంతలకు కణ్వ మహామునిచే నిట్లు జెప్పించి యున్నాడు.

సీ. అత్తమామలకు నీ ◊ యాపనేమి వెట్టుచుఁ
గను సన్నఁజేయు మీ ◊ పనులెఱింగి
ప్రాణ మిత్రులుగా ◊ భావించి మే ప్రొద్దు
సవరింపు మీ ప్రేమ ◊ సవతులందు
భర్త యొక్కొక్క వేళ ◊ బహుమానము మొనరింప
గదియ రానీకుమీ ◊ గర్వరేఖ
పతి చిత్తమెఱిగి త ◊ త్పరి జనంబుల మీఁద
జేయుమా మిగుల దా ◊ క్షిణ్య గరిమ
కలక నొందకు మాధవుఁ ◊ డలిగి నపుడు
పలుకులను జేసికుమా ◊ పరుసఁ దనము

సిరి వెలిగాంగ దిగుగునే ([illegible]
కులమునకు నాథుడు నా ([illegible]

మఱియు నీ క్రింద నైషధము శాకుంతలము [illegible] చరిత్ర నుండి యొసంగబడిన పద్యములు [illegible] కొన్నిటి యనుకరణమని దోపక మానదు.

మ. కమలేందీవరషండ మండితసరః [illegible]
గమి కర్మీకృతనైక నీవృదుదయ [illegible]
రమణీయం బల్లవపాణిఁ బద్మనయనం [illegible]
సము పిపస్థని నస్థి నాస్థి చిత్రాన్న పేటము [illegible]

శా. చంచత్పల్లవ కోమలాంగుళి కిరస [illegible]
స్యంచ చ్చందన గంధ [illegible]
గించి స్మర్య దళ్లతా [illegible]
క్షించె రాజు శకుంతల [illegible]

శ్రీ॥ శాకుంతలము.

మ. అతఁడా వాతె పరంపరా పరిమళ [illegible] జనా
న్వితమిందోప్పలనిచేరఁ [illegible]
శతపత్రేక్షణఁ జాబరీక [illegible]
నతనాభి నవలా [illegible]

మను చరిత్రము —

చ. తరుపుల పొంతఁ [illegible]
దగుణి దమోరి [illegible] ప్రథం
దరళ విలోచనం దతని [illegible]
దరుణ శశాంక [illegible] దరంగ [illegible].

మరియు నీ క్రింది పద్యములు విలసించిన తీరు సహృదయులకు తేటగాను ఇట్టె గోచరించును.

సీ. వేడి యశ్రులు విడువంగ, వెక్కి వెక్కి
యేడ్వ దొడగె లతాంగి వ్యథను బ్రేమ
మృదుల పరిదేవనాత్మక స్మృతి మనుగ
కంఠరాకు పికారికా కలికయలర. [illegible]

శా. కొసరి వసంతకాలమున కోయిల క్రొవ్విన భంగి నేర్పున
చ్చిరసరోరుహనేత్రి కొండొకరిఁ బెట్టయెలుంగున వెక్కి వెక్కి వె
క్కసమగు మద్యవేగమున గాటుక కన్నుల నీరు గారగా
యసిరి కాయలంతలు ప వాధరముల్ దగువారు నవ్వుగాన్.

కాశీఖండము

ఉ. పాటున కింతులోర్తురె కృపారహితాత్మక సీవు గ్రాంచెదా
చోటలభవత్ నఖాంకురము సోకెగనుం గొనుచుంచు వాపయు
ప్పాగల గంధవేదన నె పంచిడి దోఁచెఁగను స్వానంబుతో
మోటిన చిచ్చు గుబ్బచను మిట్టల నశ్రులు చిందువంగఁగన్.

మనుచరిత్రము.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభు గట్టడుటల్ లతాంగి పంకజ
శ్రీసఖమైన మోముపయిఁ జేల చెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయ కంఠ కలకంఠ వధూకలకాకలీధ్వనిన్.

పారిజాతాపహరణము.

శా. అజాబిల్లి తెలుంగు శ్లోకిలు కాంచగా తేజోరాశిగా
రాజశ్రీ సఖుమైన మోహము సస్పృహం గ్రంథస్థ సమగ్రమై
రాజవాసన యొప్పంగ నిస్సవర్ణ ప్రాస్య పతి రాంధ్రకృతి
భోజీ మేటి నిపుంచి కాంచి సుధా స్ఫూర్తి రసోంపుగా.

శ్రీనాథుని సీసములు

శ్రీనాథుని సీసములని సారస్వత లోకమునందు కావ్యములు సీసము లను గూర్చిన ప్రశస్తాభిప్రాయ మొందుచున్నది. సీసపద్య రచనయందు గాంభీర్యము, సరళధార చేవగల శైలి యున్నను సూత్రము పద్యము లెన్నింటియో గ్రుచ్చి యెత్తిన యుక్తి-ని గణనలన ఈతని తెలుగు కవులందఱు నొరవళ్ళుగా నుంచుకొని యనువదించిరి. ఈతని సీసములు కట్టి ప్రాశస్త్యమును గూర్చుటకు ఈతని కవిత్వ మునందు ప్రసారమునందు మాత్ర తెక్కువగా నుండును నగిషీలగల గుణములనే ప్రధానముగ నితడు వాడుకొనెను. అందువలన నాటి గీతములవలె పద్యములవలె నగము నడచి తుంటు వడి ఈతని సీసములు ధారాళముగా నుండును.

సంస్కృత సమాస భూయిష్ఠములుగా రచించినను, తేట తెలుగు మాటలతో గూర్చి వ్రాసినను, యీతడు సీసమునే ప్రధానముగా నెరవి పోషించి, ప్రదర్శించినాడు.

ఇందుల కుదాహరణములు.

జనమే జయారబ్ధ సప్తాధ్వరా హయాంత
చతుస్త్రింశ స్స్వహాస్రముల బోలి

భీమ ॥

తనరీయ దంష్ట్రైక ధవళాంత స్త్రీర్ణో
ద్దండ తేజః కీర్తి మండలుండు

శ్రీరంగా ॥

ఎవ్వాండు డాచేతి క్రోవ్వాడి నఖమునం
జిదిమె భాసా దేవి చిగురు ముక్కు.

ఇటులతిమాత్రా చందోనియమ పద్ధతులపై నడపంబడిన పద్యము లగుటచే నివి కేవలము పద్య స్వరూపములు కాక గేయములును గేయములు నైనవి. ఇందువలననే నేటికిని రాగజ్ఞానముగల కొందఱు శ్రీనాథుని సీసములను తాళలయాన్వితములనూ జేసి కీర్తనలుగా బాడుకొనుచుందురు.

ఈతండు చాటువుగా జెప్పిన పద్యములలో గొన్నింటిని సందర్భోచితములైన వానివని తన గ్రంథమునందు జెప్పి యది కాల ప్రవాహమున బడి నశింపకుండునట్లు గాపాడినాడు. ఇందుల కీక్రింది పద్యము నిదర్శనమై యున్నది.

సీ. ముడువంగ నేర్తురు ♦ మూల దాపటికి రా
జికుర బంధము లీగ ♦ జిరువాటం
బొన్నపువ్వుల బోలు ♦ పొక్కిళ్ళు బయలుగా
గట్ట నేర్తురు సీర ♦ గట్టి భరముసం

నొడువంగ నేర్తురే ॥ నిద్ర వేళల జెప్పంబుగ
నవతంస పంబుగా ॥ నప్సరసల
పచరింప నేర్తురా ॥ పంచబాణుని సన్నిధాన
పసిఁడి పాదంబులఁ ॥ [illegible]
పర్యాసయు నిగ్గు [illegible] ॥ ప్రాంత [illegible]
తగిలి ప్రాయము కోరిక ॥ [illegible]
బందికత్తెలు సురసుందరులు ॥ పాడి వేయి
గంబిచిచుఁజవ తేలు సుమనాన్తి ॥ [illegible]

ఇత్యాది కాశీఖండము తృతీయాశ్వాసములోని [illegible] పురము మీఁదుగా తీర్థయాత్ర గావించు సందర్భములో [illegible] లేనట్టిదియు కథా సందర్భమున కంతగా నుపకరింపని [illegible] మాట సందర్భమునకుఁ దగిన [illegible] కరిగినపుడు చెప్పిన పద్యము [illegible] యుండునని తలంపవలసి యుండును.

మరియు ఈతఁడు ఒక గ్రంథములో దాను రచించిన పద్యములను మరియొక గ్రంథములో నదే సమయమున జెప్పవచ్చిన నా పద్యములను విశేష భేదము లేకుండ మార్పుగాని [illegible] గాని పొందించి గాని వ్రాయుచుండుట [illegible].

గీ. వాని గలలోన గాంచి ॥ వనట మునిఁగియు
వాని మార్పున బేర్కొని ॥ మానవతియు
వానిగా నాత్మ భావించి ॥ వగచి గనుచు
నప్పళింపని సతియు లే ॥ దయ్యె నపుడు

అను శృంగార నైషధమందలి యీ పద్యము [illegible] ప్రాయమును పొందించి యున్నఁగా శివరాత్రి [illegible] వ్రాసి యున్నాడు.

సీ. హృదయము మునిభర్తృ ◈ నేకాంతమున నుండ
వాని చింతింపని ◈ వనజ ముఖియు
నొకమారాతని జూచి ◈ యొకసారి యెదగ్రుచ్చి
యభిలషింపని విద్రు ◈ మాధరియును
గలలోన వానిని జ ◈ క్కగ కౌగిటను జేర్చి
ముగు లేక గాని ◈ మూర్ఛిల్లనియును
నతని రూపంబు గు ◈ డ్యంబులందు లిఖించి
యందంబు జూడని ◈ యంగనయును

చెలుల చేతను బ్రోదిరా ◈ చిలుక చేత
వాని గుణములు వినియు కువ ◈ ద్వద్వయంబు
బాదుకో పులకింపని ◈ పైదలియును
బన్నిదము వేసినను లేరు ◈ పట్టణమున.

ఈతడు క్రీడాభిరామ మందలి యీ క్రింది పద్యమును కొలది మార్పుచే భీమఖండమున జెప్పి యున్నాడు.

తే. గార్గ సిద్ధాంత మతమునః ◈ కాల కలన
శకున మూనుట యది బృహ ◈ స్పతి మతంబు
వ్యాస మతము మనః ప్రసా ◈ దాతి శయము
విప్ర జనవాక్య మరయంగ ◈ విష్ణుమతము.

అంత్యదశ



శ్రీనాథుండు చిన్నతనమునుండియు గ్రంథములను రచించి యే భూపాలునకో యంకిత మిచ్చి వారిచ్చిన ద్రవ్యమును స్వీకరించుచు

సుఖముగా [illegible]
మొక్క తీరున [illegible] ఘోరముగాను విద్యా-
శీతఁడు జీవించియుండెను [illegible]
నీతఁడు తన కాశీఖండము [illegible]
నారంభించెను. బొడ్డుపల్లియందు [illegible].
ఆ సంవత్సరమున వ్యవసాయము [illegible]
తన యవస్థ యంతయు నీక్రింది విధముగా [illegible].

సీ. కవిరాజు కంఠంబు ◆ కౌఁగిలించెను గదా
పురవీధి నెదు రెండ ◆ బొగడ దండ
సార్వభౌముని భుజా ◆ స్కంధ మెక్కెను గదా
నగరి వాకిటి నుండు ◆ నల్లగుండు
ఆంధ్రనైషధ కర్త ◆ యంఘ్రి యుగ్మంబున
దగిలి యుండెను గదా ◆ నిగళ యుగము
వీరభద్రారెడ్డి విద్వాంసు ◆ ముంజేత
వియ్యమందెను గదా ◆ విసరు గోల
కృష్ణవేణమ్మ గొనిపోయె ◆ నింటి పంట
బిలబిలాక్షులు తినిపోయె ◆ [illegible]
బొడ్డుపల్లెను గొడ్డేరి ◆ మోసపోతి
నెట్లు చెల్లింతు టంకంబు ◆ లేడునూర్లు.

శ్రీనాథుడు తన యవసాన దశయందు [illegible] యుండెననుట నిస్సందేహము. మరియు నీతడవసాన కాలమున చెప్పిన పద్యములు పీఠికయందు దీనికే నుదాహృతము లైనవి.

శృంగార నైషధము

కవిసార్వభౌముండగు శ్రీనాథుడు రచించిన గ్రంథము లన్నింటి యందును శృంగార నైషధ మత్యుత్తమమైనది. భట్టహర్ష మహాకవీశ్వరుండు రచించిన సంస్కృత నైషధమున కాంధ్రీకరణము. ఈ యాంధ్రీకరణమును గూర్చి నైషధమునందాతడిట్లు వ్రాసి యున్నాడు. భట్టహర్ష మహాకవీశ్వరుండు గవికులాదృష్టాధ్వపాంథుడు రచించిన నైషధ శృంగార కావ్యంబాంధ్ర భాషా విశేషంబున నవీన మనిపింపనుపా యాంగమంబుగా శబ్దంబనుసరించియు, నభిప్రాయంబు గుర్తించియు, భావంబు పలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు నౌచిత్యం బాదరించియు ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబుగా జెప్పబడినది.

ఈతడింతకు ముందుగా రచించిన గ్రంథముల యాంధ్రీకరణము నందెక్కుడు స్వాతంత్ర్య మవలంబించినను యితిస్వాతంత్ర్యమును విడువక యాంధ్రీకరణంబు లైనను స్వతంత్ర గ్రంథము లగునట్లుగా రచించి తనకు బిమ్మటి ప్రబంధ కవులకు మార్గదర్శకు డైనాడు. నైషధము నందలి యితి వృత్తము నల దమయంతుల వివాహముతో సమాప్తము చేయబడినది. ఈ శృంగార నైషధ కావ్యంబున ప్రాధాన్యాంగముగా నుండు పద్యరత్నము నుదహరించు చున్నాడను.

—♦ దమయంతి హంసతో నలునిదక్క నన్యుని వరింప ననుట ♦—

తే. నిషధ భూపాలు నొల్లకే ♦ నృపతి నొరుని
నభిలషించితి వేని హం ♦ సాగ్రగణ్య
యామవతి చంద్రు నొల్లక ♦ యన్యునొకని
నభిలషింపంగ నోంకార ♦ మాచరించు

తే. అగ్ని నీ మానసాఖ్య రా ◊ గాగ్నిశిఖల
[illegible] సంపర్క [illegible] ◊ [illegible]
నలుని దక్షాంగ [illegible] ◊ [illegible]
విడువు సందేహ [illegible] ◊ [illegible].

తే. అనల సంబంధ [illegible] ◊ [illegible]
నసల సంబంధ [illegible] ◊ [illegible]
చాలు సందేహ [illegible] ◊ [illegible]
దరళి చక్రాంగ వాహిని ◊ సరగ [illegible]

శా. తద్భా సీత్స్వవచంబు గైకొని కృతార్థత్వంబు [illegible]
తద్దివ్యాంఘ్రి సరోజ వందన [illegible]
[illegible] ◊ [illegible]
[illegible] ◊ [illegible]

తే. అతనిఁ గోరుదు నేనుఁ [illegible] ◊ [illegible]
వంత జింతామణికిఁ [illegible] ◊ [illegible]
బ్రహ్మముఖుఁడైన యోగిము నా ◊ [illegible]
పెన్నిధానంబు మూటఁ [illegible] ◊ [illegible].

సీ. మనమున లోకపాలు రెవ ◊ [illegible] ప్రేరేపింతు దఁ
క్కిన సురకోటి రానుఁ దుల్యగ నీవు ◊ నాకు మాట జెప్ప నేటికిఁక
గొనకొని యీ నృపాలునకు ◊ గాఁపురంబుకై శపథంబు చేసెద
నన్నవిలుకాని పాదనళి ◊ నంబుల పైరీతి యన్న దోయిపై

గీ. ఆతఁడు శుద్ధాంతగామి యై ◊ యరుగు నీవు
నా ప్రసంగంబు సేయని ◊ నల నృపు గాను
భామినీ ముఖదాక్షిణ్య ◊ బలిమి కలిమి
నితర కాంత నిషేధించు ◊ నవ్వాఁడైన.

ఉ. నా గతి విన్నవించుటకు [illegible] ◊ [illegible]
భోగ [illegible] ◊ [illegible]
ప్రాగిన వారికెంపగునె ◊ [illegible]
రోగము గిట్టనేని విషా ◊ [illegible]

క. వె. కదిసి నా తెఱంగు ◊ [illegible] రాసికి
చిత్తుడైన పతికి ◊ జెప్పవలెను
దన విబోధ నిద్ర ◊ [illegible]
ప్రథమ కారణంబు ◊ పక్షిరాజ.

తే. అధిక రోష [illegible] ◊ [illegible]
[illegible] రసతికి విన్నవించకు ◊ నాయనాస్త
వైత్యాదోషా దయంబున ◊ [illegible]
జిహ్వకును పంచదారయు ◊ చేదుగాదె.

—◊ చంద్రోపాలంబనము ◊—

ఉ. హాలహాల ద్వయంబు గల వారిబుధి ◊ బుట్టినవాడు [illegible]
జ్వాలల తోడ సందోకని ◊ సంబోక వేళ పుట్టిన [illegible]
వేలుపు లోలిమై ననుభ ◊ వించిన రెంటన యీ [illegible]
[illegible]లము గాకయున్న యది ◊ [illegible]

సీ. విరహిణీ వధమహా ◊ దురిత పంక కళంక
కలుషితాత్మకుడైన ◊ ఖలుడు వీడె
కాలకూట కఠోర ◊ కల్పాంత వహ్నికి
దోబుట్టువైన ఘా ◊ తుకుడు వీడె
చందనదీధితికర ◊ జ్వాల మండలములో
బ్రోదిఁ బొందిన మహా ◊ ద్రోహుడు వీడె

కాదంబరంబును బాను ◊ గాడ్పొక్క దక్షిలో
నతి మాత్సుమనస్సు ◊ గ్రాతి విడె
సీలసి కేయూర కాంగ ◊ దరణ్యాని కరంక
విమల రస ప్రతిపాకి భా ◊ సాంసంయ పిడె
గగణ మనర్చ్యద్ర భూమినే ◊ కితవము తిరుగు
నదియాలు మిసెడ కొరిడప ◊ దాస్యంబు పదె

సీ. జనన కాలము నాఁడు ◊ జలరాశి కుక్షిలో
దరిగొండ పొరివోవ ◊ డాకెనని
గ్రహణ వేళల యందు ◊ రాహువు వాహరించి
తృప్తిమై గ్రసన ◊ ద్రేచెనేని
విగతము నేత్రాగ్ని చేతి ◊ బిలిమారగించుచో
ప్రతిపాకముగ జేసి ◊ ప్రాణి నేని
నపర పక్షము పేరి ◊ యమవస్యాఖ్య దేవత
రొయిక మాలుగా నాకు ◊ ముడిచెనేని
కుంభ సంభవు డబ్ధితో ◊ కూడ గ్రోలి
తజ్జలముతోడ వెడలింప ◊ దలవ జేని
విరహి జనులింత పడుదురే ◊ ఓనిచేత
నక్కటా పైకములు సేయు ◊ దమ్యోగాళి.

తే. ప్రాణసఖులార వెన్నెల ◊ బయలి కేవులు
మించుటద్దంబు గోలయు ◊ గొంచు తేండు
చోరుడల చంద్రు డద్దంబు ◊ సొచ్చినపుడు
వంచనము లేక వేయుడి ◊ పొంచి యుండి.

వ. అనతెంసంబవు పార్వతీ పతికి దు ◊ గ్ధాంభోధికిన్ గూర్మి
పట్టిని బృందారక ధేనుకల్పతరు వా ◊ టీ కౌస్తుభ శ్రీసుధా

నవదిగ్భాగ [illegible] ∘ [illegible]
కవ్వనే ధర్మ్యము [illegible] ∘ [illegible]

— ∘ మన్మథ [illegible] ∘ —

సీ. భువన మోహన [illegible] ∘ [illegible]
నశరీర భూషణ ∘ [illegible]
విరహ మాలిన్య ము ∘ [illegible]
కలిగోపు ముగ నీవు ∘ [illegible]
ప్రాల్గల రతిదేవి ∘ భాగ్య [illegible] గదా
ప్రసవ సాయక [illegible] ∘ [illegible]
చాలబాసె నేడు ∘ సకల ప్రాణులును
పంచత్వ మొందియుఁ ∘ బంచబాణ
తమ్మి పూచూలి నీ శరాగ్ర ∘ [illegible]
లోక సామ్రాజ్య [illegible] ∘ [illegible]
దరుణగల కైమన్ముంచు [illegible] ∘ [illegible]
విరులు నీ కాముధనుఁబుగా ∘ నింపి నాడు

— ∘ దమయంతీ సౌందర్య వర్ణనము ∘ —

తే. ముదిత బ్రహ్మాని కాంతిలో ∘ మునిగె ముందల
నంత నానంద రసవార్ధి ∘ యందు దేలెఁ
బిదప సమ్మోహన బాష్పాంబు ∘ బిందు ధారఁ
యందు నవగాహనము చేసె ∘ [illegible]

చ. సువతి ముఖేందు మండలము ∘ [illegible]
భ్యుదయము బొంది యెంతయును ∘ [illegible]
మదిఁ గను భీతిఁ బొంది వక్ర [illegible] ∘ భూవరు దృష్టి నేర ప
మ్మనగజ రాజ [illegible] కుచ ∘ [illegible]

తే. యౌవ నాంభోధ గోద్భూత ◆ హావభావ
వారి ధారాభి పూర్ణ శృం ◆ గార సరణి
యబ్జ భవసృష్టి విద్యాక ◆ హాస్యభూమి
నిఖిల లావణ్య సీమ యా ◆ సిరజాక్షి.

సీ. సకల శైశవ యౌవ ◆ నీయ సంధ్యావేళ
యానన చంద్రబిం ◆ బామృతంబు
లప నామృతాంశు బా ◆ లప్రభా జాలంబు
బంధు జీవ లతాంత ◆ బాంధవంబు
పరిపక్వ బింబికా ◆ ఫల విళంబన ముద్ర
విద్రుమ ద్రుమ లతా ◆ విసియ మంబు
మదన నారాచకో ◆ మలహేంగుళి చ్ఛాయ
యస్మన్మనోను రా ◆ గాంకురంబు

గీ. మహిత లావణ్య గుణ జాయ ◆ మాన బహుళ
మాధురీ చిత్ర చిత్ర శోభాన ◆ మన్వితంబు
ప్రార్థనా కల్ప పాదప ◆ ప్రాజ్య ఫలము
తియ్యపూఁ దేనియల క్రోవి ◆ దీనిమోవి

సీ. గంధ వారణ కుంభ ◆ గౌరవ స్ఫురణంబు
కనక కుంభములకు ◆ గల్గెనేని
వికచ కోమల కాంతి ◆ లీలా విశేషంబు
చక్ర వాకములందు ◆ జరిగె నేని
మాలూర సౌభాగ్య ◆ మహి మాను భావంబు
దాడిమీ ఫలముల ◆ దగిలె నేని
నవ కలో న్మీలిత ◆ ప్రసవ గుచ్ఛచ్ఛాయ
యబ్జ కోరకముల ◆ కబ్బెనేని

గీ. గాని సరిచేయఁగా రాదు ♦ వాసి సుమ్మి
హరి విరించి శశిల భా ♦ రాన శోభ
కాంచనాచల శృంగ భా ♦ గంబులగుచు
రాజితములైన దీని వ ♦ ప్రోజములకు

— విహార స్థలవర్ణనము —

క. ఒక చోట పుష్ప పందిరి
యొకచోఁ జప్పరము దూఁగు ♦ టుయ్యెల యొకచో
సకినల గిలి గిలి మంచం
బొకచో గప్పాపు బలుగు ♦ టోవరి యొకచోన్,

సీ. ఒకచోట సాలభం ♦ జిక గీలు పన్నిన
మని పెంపు రవగొంగ్లు ♦ పరిఘ విరచు
గుద్య గర్భాగార ♦ గూఢమై యొకచోట
నలవోక నొక్క వ ♦ ద్మాక్షి పలుకు
నొక చోట జలయంత్ర ♦ యుక్తి నీలపు రాల
మొగులు చల్లని చిన్ని ♦ మూసురుగురియు
నొకచోట జగలు చం ♦ ద్రికలు గాయుచు నుండు
జంద్రి కాంతోపల ♦ స్తంభ వితత
రమణ భాషిత రాజకీ ♦ రముల తోడ
నొక్కచోట విటంగ ని ♦ ర్వ్యూహ పంక్తి
ననమ శరశాస్త్ర శారిక ♦ లభ్యసించు
శారికలు నూత్న కనక పం ♦ జరములందు

తే. కోరంగించిన కడకంటి ♦ కొలికిజా చి
వాడి నాలిక పూదూపు ♦ పంక దీప్ప

శృంగార నైషధము

చొరగి రతిదేవి పాలిండ్ల నొత్తగిలిన
యించు విలుకాని వ్రాసినా రిపుడు నందు.

సీ. అమర వల్లభుడు గౌ తముని భార్యకు ముల్లాలి
జికటి తప్పు జే సిన విధంబు
సితభాను డాచార్యు చిగురాకు బోడిపై
గన్ను వైచిన వన్నె కలువు మకులు
నక్షేట దాశర న్యకను నవ్వివాహ లగారి
... బొందిన పరా శరు విరాళి
గారావు గూతుపై గాగాని వనిబూను
వనజ సంభవుని నె మ్మనము వెలితి
దారు వనవ్ని శీతాంశు ధరుస రంతు
శౌరి గోపాల భామల చొక్క కేళి
కామ రస భావములు మించి కానబడగ
దీర్చి యిడువుల యందు జి త్రించి నాడు.

... ...

సీ. అధరంబు చవిసూపు మన్న మేవియు నొల్ల
నని చెక్కు జేరి మం తనము పలుకు
దైన్యంబు దోప ప్రార్థన సేస నుది బొంది
బలిమి సొంపు నను చుం బన మొనర్చు
వదనార విందా స వము ప్రసాదము సేసి
నను నేలి కొంటిగా యనుచు మెచ్చు
ననుగు భృత్యుండను నీ పనియర్థి మగువంచు
నూరు సంవాహనం బొయ్య జేయు

గీ. నేల కుసుమాస్త్ర కేళికి నింత వెరవ
వెరవకే నేమి నీ సఖి వితతి రామి

యనుచు దగ బుజ్జగించి హా ॰ స్యాంబుజంబున
వలపు గీలుచు మురిపెంపు భా ॰ వల్లభుండు

నైషధము 15 వ శతాబ్దము యొక్క మొదట రచింపబడిన గ్రంథము. అందున్న ఈ క్రింది పద్యము వలన నప్పటికే భూపాలుర యంతఃపురములందు విద్యుద్దీపము లుండెడివా యని యనుమానించు నవకాశము గలుగుచున్నది. ఈ క్రింది పద్యమున విద్యుద్దీపికలు వర్ణితములై యున్నవి.

సీ. ఒక దీపమార్చిన ॰ నున్న దీపంబులు
నప్పుడె తమకు దా ॰ మారుటయును
దాని వృత్తాంతానిల ॰ చేలాంచలాదిక
వ్యాపారముల ॰ దీపమాఱమియును
మిటిన దీపంబుల ప్ర ॰ యత్నంబున
మరిచూడ జూడంగ ॰ మండుటయును
మండి యాయునాడి ॰ మండిన దీపముల్
వెలుగు జీకటి గా ॰ వించుటయును
గీ. గలుగు నట్లుగ వరశక్తి ॰ కలన రాజు
శిల్పముల నవ్వటాలకు ॰ జేయుచుండ
దరుణి కుతుకత్రత పాద్భుతా ॰ టంక భార
సంకట స్థాయియై సారి ॰ గాంక మయ్యె.

భీమ ఖండము



ఇయ్యది స్కాందపురాణాంతర్గతమైనది. గోదావరి జిల్లా యందలి దాక్షారామము (ఇపుడు ద్రాక్షారమము అని పిలువబడుచున్న)

అను స్థలమహాత్మ్యమును దెలుపునట్టి గ్రంథరాజము. ఇందలి దైవతము భీమేశ్వరుడు. ఈ దాక్షారామమునకు దక్షిణ కాశియని నామము గలదు.

—◆ చంద్రోదయ వర్ణనము ◆—

ఉ. ఆతత లీల గోముల నభాంశుక ◆ పాళి మహాంధకార సం
ఘాతము మీటి వమ్ముగను ◆ గా శశలాంఛను డభ్రవీధికిన్
శ్వేతవరాహమూర్తి యగు ◆ వెన్నుడు ప్రన్నినమొంటికోరధా
త్రీతల మోత యాతయు ధ ◆ రించిన యట్టి విజృంభణంబునన్

తే. అర్ధమండల ముదయించె ◆ నమృత భాను
డుదయ రాగంబుతో గూడ ◆ నొప్పు మిగిలె
ప్రకట తాంబూల రాగసం ◆ రక్తమైన
ప్రాగ్దిశా కాంత బింబా ధ ◆ రంబు వోలె

క. శంకలితోదయ రక్తి శ
శాంకుడు శోభిల్లె గైరి ◆ కావని ధరవ
ప్రాంక క్రీడా పాటల
సంకర భృత కాలకూట ◆ సంకాశుండై.

సీ. కాదు కాదుదయాద్రి ◆ కనక కూటంబిది
డంబైన పానవ ◆ ట్టంబు గాని
కాదు కాదిది సుధా ◆ కరపూర్ణ బింబంబు
కాశ్మీర శంభు లిం ◆ గంబు గాని
కాదు కాదుదయ రా ◆ గ ప్రకాశంబిది
నవ కుంకుమా లేప ◆ నంబు గాని
కాదు కాదిది కళం ◆ కచ్ఛటారింభోళి
పూడి చేసిన కల్వ ◆ పువ్వుగాని

గీ. యనగ నష్టాగ్రవములు నిం ◊ స్నంటికాంగ
చంద్ర కాంతో పలంబులు ◊ జాలువారగ
నసమ కరసాధ్వ భానుము ◊ లార్యాల గోపురాల
విభుడు విశ్వంబు వెన్నెల ◊ వెల్లి దేల్చె

సీ. అభిషేక మొనరించు ◊ నమృత ధారా వృష్టి
మదనాంతకుని ముక్తి ◊ మంటపికకు
నలవోక విశా ◊ లాక్షీ మహాదేవి
నిద్దంపు చెక్కుల ◊ నీడ జూచు
నెలయించు మిన్నేటి ◊ యిసుక తిన్నెల విహార
చక్రవాకాంగనా ◊ సముదయంబు
ఢుంఠి విఘ్నేశుని ◊ స్ఫురకరాగ్ర వేదిస్సై
గొదమ చుక్కల రాజు ◊ గుస్తరించు
గాయు వెన్నెల యానంద ◊ కాననమున
గాలభైరవు దంష్ట్రికా ◊ జాలు కొలుపు
విభుడు వారణాశీ సోమ ◊ వీధి చక్కి
నభ్ర ఘంటా పదంబున ◊ నగుగు నప్పుడు.

సీ. రోహిణీ గాఢోప ◊ గూహానంబున
కస్తూరి కాస్థాన ◊ కంబ సంగ
రాహు దంష్ట్రా ఘాత ◊ రంధ్ర మార్గంబున
లలిదోచు నాకాశ ◊ లవమనంగ
నైర్మల్యమున జేసి ◊ నడుమ గానగ వచ్చు
కమిచి మ్రింగిన యంధ ◊ కార మనగ
జన్మ వేళను మంధ ◊ శైలాబ్ధి ఘట్టన
సంభ వించిన కిణ ◊ స్థాన మనగ

విరహ పరితాప వేదన ◊ వేగుచున్న
చక్రవాకాంగనల కటా ◊ క్షముల రొగ్గి
యావహిల్లిన కరపూప ◊ మనగ నొప్పు
ముందు గగనాధీశ బింబంబు ◊ నడిమి నుచ్చం.

—: వ్యాసాదులు దాక్షారామము ప్రవేశించుట :—

వ. అపుడు ఘటోద్భవుండు దక్షారామ స్థానంబు సత్యవతీ సూనునకు జూపి వెండియు నిట్లనియె.

సీ. లీలా విలాస లా ◊ లితలోక హార్దంబు
గోమేధికాగుప్త ◊ గోపురంబు
గోపుర స్థితశాత ◊ కుంభ కుంభ శతంబు
దివ్యరత్న నిబద్ధ ◊ దేవగృహము
దేవ గేహ కీర్ణ ◊ దివిజాప్సరశ్శ్రేణి
యక్షులస్తు ప్రపూ ◊ ర్ణాపణంబు
వివిధా పణస్వర్ణ ◊ వేదికా ధ్యాసిత
యక్ష గంధర్వ వి ◊ ద్యాధరంబు
శంఖ భేరీ మృదంగ ని ◊ స్సాణ పటహ
ఝల్లరీ వేణు వీణాది ◊ శబ్ద నివహ
కలకలోద్వేజి తాశేష ◊ కల్మషంబు
నయన భాగ్యంబు దక్షిణా ◊ నంద వనము.

సీ. ఘల్లు ఘల్లని రత్న ◊ కంకణంబులు మ్రోయ
గంధవాహుని యాలు ◊ కసవునూడ్చు
లక్ష్మి కెంగేలీ ◊ లార విందమ్మున
గలయంపి చిలికించు ◊ గమ్మ దేనె

ద్రాక్షపక్వ్వయము బాను ◆ [illegible] పుష్పగంధి
వలి ముత్యముల [illegible] ◆ [illegible]
నధివాసములను జేయు ◆ [illegible]
ధూపార్థి మహిమాసాక్షి ◆ [illegible]
సప్త తాశనగేంద్ర ◆ చంద్ర సూర్యులు
ఫణామణి జ్యోత్స్న దివియుగం ◆ బులగుచుండ
సోమ మకుటుని గారాబు ◆ బోటియైన
దక్షవాటిక బ్రతి మహా ◆ త్సవము నందు

మ. ధనకోటి విని బద్ధకేతనశత ◆ ప్రాతిష్ఠ [illegible]
బను వేల ద్వ్యపతార్థ దానవిధి ◆ ఘూర్ణారావ [illegible]
బనియే సాక్షి నిరీక్షితేశ్వర మహా ◆ ద్య [illegible]
బను సంధ్యాగత లోకపాలకముద ◆ [illegible]

తే. మొగులు ముట్టిన సురపద్మ ◆ మూర్ధ వీధి
గోటి పడగల బొలుపారు ◆ గోట కోటి
పట్టణమ్మున జావళీ ◆ పల్లవముల
నెట్టుకొని పాపముల బోయు ◆ దట్టు కరణి

సీ. ఎచ్చోట తీర్థంబు ◆ లే కాదు జనుల కీ
చ్ఛామాత్ర భోగ మో ◆ క్షప్రదములు
కీర్తింతు రెద్దాని ◆ కీర్తి గంధర్వులు
గాంధర్వమున యక్ష ◆ గాన సరణి
జంకించు నెద్దాని ◆ శబల సౌధపరి
ధ్వజ పటంబులు దేవ ◆ గృహముల
వసియింతు రెద్దాన ◆ వాల ఖిల్యాదులు
తపను లష్టాశీతి ◆ దశశతములు

పెద్ద యమనరేంద్రు పురలక్ష్మి ♦ కింత పెద్ద
యట్టి శ్రీ దక్షవాటి మ ♦ హా పురంబు
నద్భుతం బంది చూచిరి ♦ యాది మునులు
సత్యవతి నందనుఁడు సంభ ♦ సంభ్ర ముడు.

సీ. దక్షాధ్వరానల ♦ త్రయ తీర్థ మొక్కటి
యోగాగ్ని నెందున ♦ నోరసె గౌరి
యఖిలేష్ట సంసిద్ధి ♦ యందు రెండవ తీర్థ
మొందేని నను గాంచె ♦ సిష్ట సిద్ధి
సోమేశ్వరం బంద్రు ♦ సారిది మూడవ తీర్థ
మొందేని నఘుము వి ♦ గ్రింకు లింకు
హైమవతం బందు ♦ రది నాలుగవ తీర్థ
మొందేని హిమవంతు ♦ డొందె వరము
సప్త గోదావరంబు పం ♦ చమ సుతీర్థ
మఖిల సుభములు నెందేని ♦ నావహిల్లు
బంచ తీర్థంబు లివియాడి ♦ పంచ జనుడు
పాయు బంచేంద్రి యోద్భవ ♦ పాతకములు.

—: శివుని యాజ్ఞను సురాసురులు విఘ్నేశుని బూజించి
పాలకడలి తరి వంద్రామల బడయుట :—

తే. మనము విఘ్నేశు సేవింప ♦ మరచినార
మతని సేవింపకున్న నే ♦ లా ఫలించు
నంగిల కార్యంబులును నవ ♦ శ్యము ఫలించు
నర్థి గార్యార్థ మిభవక్త్రు ♦ ననుసరింప.

మ. అనియంభోధితటోప కంఠమున ద ♦ ఖారామ మధ్యంబునన్
ఘననిందాండవ విఘ్ననాయకు మహా ♦ కాయున్ సముత్తప్త కాం
చన సంకాశన నేకరత్న ఖచిత ♦ స్వర్ణాగ్ర సింహాసనం
బున గూర్చుండగబెట్టి భక్తి పరతం ♦ బూజించి రవ్యగ్రులై

సీ. జలకమార్చె బలారి ◊ సప్తగోదావరీ
సలిల ధారా [illegible] ◊ [illegible]
గర్పూర కస్తూరి ◊ కా గంధ సారంబు
నలదె [illegible] ◊ [illegible]
బ్రహ్మ గాచెన [illegible] ◊ [illegible]
[illegible] ◊ [illegible]
పారిజాతక తరు ◊ ప్రసవ మాల్యంబులు
వక్షస్థలంబున ◊ [illegible]
ధూమకేతుండు [illegible] ◊ [illegible]
[illegible] ◊ [illegible]
నంధకాసుర [illegible] ◊ [illegible]
వీచె పవనుండు [illegible] ◊ [illegible]

కాశీఖండము



ఇదియు భీమఖండమువలెనే స్కాంద పురాణాంతర్గత మగు ఖండముల నేబదియింటిలో నొక్కటియై యున్నది. ఇది వీరభద్రారెడ్డి కంకిత మీయబడినది. శ్రీనాథుడిద్దానిని సుమారు నలుబది వత్సరముల ప్రాయమున రచించి యుండవచ్చును.

—◊ సూర్యోదయము ◊—

సీ. చిఱుసాన బట్టించు ◊ చిటిలి సేయుచు చిన
 గంద్ర గోష్ఠలి సుశా ◊ గహాని లతిక
మాంరోహణప్ప సిబిడాంధ ◊ కాంగ ధారాప్పటు
 సత్పాఘ నానీక వీతి ◊ హోత్ర జిహ్వా
నక్షత్ర సుమగశా ◊ ననమాగిల్లడు శోభి
 ప్రాచి నెత్తిన హస్త ◊ పల్లవాగ్ర
మరసి మింటికి మంటి ◊ వైక్య సందేహంబు
 బరిహరింపంగ శా ◊ స్పష్ట నొనర్చి
సృష్టి కర్తలు తోలు సంజ ◊ చెలిమికాడు
కుంటు విశాఖ మహాదేవి ◊ కొడుకు గుర్తు
సవిత్రసారథి కత్తల ◊ చాయ దెలుప
నరుణు డుదయించె భాగ్గిశా ◊ భ్యంతరమున

సీ. ప్రాలేయ కిరణ బి ◊ బంబు వెల్వెలు బారె
 యస్తాచలంబుపై ◊ నుత్త మిల్ల
వరుసతో నోషధీ ◊ వల్లులు తల్లులు
 కాంత వైభవ లక్ష్మి ◊ నిచ్చు వదల
రవికాంత పాషాణ ◊ రత్నంబు లంగార్చి
 యగ్ని ప్రత్యుత్థాన ◊ మాచరింప
ప్రబలాంధ కారధా ◊ రాచ్ఛటా పటలంబు
 పంచ బంగాళమై ◊ పారిపోవ
నుదయ పర్వత కటక గం ◊ డోపలముల
చిత్రమూ లచ్చి ద్రావణ ◊ ప్రభవమైన
నెత్తు రసియెదు వి చికిత్స ◊ నివ్వటిల్ల
భాను కిరణంబు లొకకొన్ని ◊ ప్రాంకె నభము.

చ. కమలము లుల్లసిల్ల [illegible] ◆ [illegible]
త్ర ముఖ స్తృతిట [illegible] ◆ [illegible]
గుముదము నిద్ర [illegible] ◆ [illegible]
సమధిక లీల నింద్రముని [illegible] ◆ [illegible]

—: మణికర్ణికా మాహాత్మ్యము :—

ఉ. నిండు మనంబు తోడ [illegible] ◆ [illegible]
పుండి కుటుంబ భారము [illegible] ◆ [illegible]
ధుం[illegible] నాడు శైలసుత ◆ [illegible] వివాహము చేసి [illegible]
క్కండు హితుండు భాగకుడు ◆ గావలదా [illegible]

గీ. అని విచారంబు సేసికా ◆ లాంతకుండు
చూచె నరగంటగిరిరాజ ◆ సుత మొగంబు
ప్రభవమొందె నాపూవున ◆ బ్రావృషేణ్య
ముదిర నీలాంగుడను నొక్క ◆ ముగ్ధ[illegible]డుడు.

వ. అబ్బాలునిం జూచి బాలేందుధరుండు.

సీ. పుండరీకేక్షణ ◆ పురుషోత్తమాహ్వయ
శిఖిపింఛలాంఛన్న ◆ చికురభార
యాజాను దీర్ఘబా ◆ హార్గళద్వయయుగ్మ
హరినీల సింహ పరి ◆ హసన కాంతి
గంభీర తరనాభి ◆ కాసార భవపద్మ
శ్యామ పిశంగవా ◆ సకి కరీర
శంఖ చక్ర గదాసి ◆ శార్ఙ్గ దివ్యాయుధ
కందర్పకోటి రే ◆ ఖా విలాస
కాశి పట్టణమున నైన ◆ క్రోశములును
పటుతర క్షేత్రమిది రాజ్య ◆ పదవి నాకు

గరిమ పుణ్యాత్మ యీకుటుం ◆ బము భరింపు
తత్పరత నీవ భాగ్యక ◆ త్వంబు బూని.

వ. అని పల్కి మహేశానుండు బుద్ధికత్వ స్వరూపి యగు విష్వక్సేనుం గాశికాపురి సామ్రాజ్యభారంబు భరింప నియోగించిన జనార్దనుండును.

సీ. చక్రమున ద్రవ్వి యొక్క పు ◆ ష్కరిణి చేసి
ఖననవేళా ప్రయాస సం ◆ జనిత మైన
ఘర్మ జలమున బూరించె ◆ కైటభారి
యమ్మహాతల్వాలంబు గా ◆ శ్యంతరమున

క. వేయును నెనమిది యేండ్ల
తోయజలోచనుడు చేసె ◆ దుస్సహతప మ
త్తోయాధారము దరిగా
త్యాయస్యాధి పతిగుజెంచి ◆ యతులిత భక్తిన్

వ. అనంతరంబు.

శా. ఇందూత్తంసుడు కాశికాధిపతి వి ◆ శ్వేశుండు ప్రత్యక్షు
డై కందర్పారి ముకుంద నిర్మిత మహా ◆ కాసారముంజూచి యా
నందంబొంది నృషధ్వజుండు బహుమా ◆ నశ్లాఘగావించె దా
మందాందోళితమౌళియై ఘుశిరో ◆ మాల్యావళుల్ ప్రోయగాన్

క. ఫణి భూషణుడు వాపీ
ప్రణుతి శ్లాఘా పరంపరల ◆ నొనరింపన్
దిరా యనుసి దక్షిణ శ్రుతి
మణికర్ణిక మిట్టి సరసి ◆ మధ్యమున బడెన్.

వ. పరమేశ్వరు [illegible] చేసియు
చక్ర పుష్కరిణీ మాహాత్మ్యకథా [illegible] నుండె.

గీ. చక్రపుష్కరిణీ తీర్థ ♦ సమీప భూమి
శంఖ చక్ర గదా పాణి ♦ [illegible] నగు
గాశికా దీర్ఘ మహాత్మ్య ♦ [illegible]
శివుడు నానతి యిచ్చెన ♦ [illegible].

—♦ అగస్త్యుఁడు వీరభద్రేశ్వరుని [illegible] ♦—

సీ. అంతః ప్రవాహిణియై ♦ యా[illegible] నే
ధరణి ధరము పొంత ♦ [illegible]
పారునే శైలంబు ♦ పాద మూలంబున
గల్లేటితో వృద్ధ ♦ గంగవాసి
యుదయించె నే కొండ ♦ యుత్తరా [illegible]
తలకుశీ సప్తగో ♦ దావరంబు
జనియించెనే శిలో ♦ చ్చయము దక్షిణమున
గణ్వ వాహిని యుష్ణ ♦ గడలు కోనగ
పద్మగిరితోడ బుట్టువే ♦ పర్వతంబు
బలిసి యుండునె యద్రికి ♦ బంచలింగి
యట్టి వీరభద్రాఖ్య మ ♦ హాచలమున
కరుగు దెంచెను వింధ్య మ ♦ దాపహారి ?

వ. ఇట్లరుగు దెంచి లోపాముద్ర కిట్లనియె.

గీ. దక్షిణా నంద విపిన మ ♦ ధ్యంబు నందు
క్రతు విధిధ్వంస వేళ దే ♦ వతల నతికి
వీరభద్రేశు డీయద్రి ♦ నెన్నఁదన్ని
గాఁమీ వారిఁదరవారి ♦ గడిగినాడు.

గీ. పంకజ జన్మభాగము వీర ◆ భద్ర గిరియు
సాంద్ర ఘనసింధి వక్షోరు ◆ సాగరాకారంబు
భువన చక్షుః కిరణంబు మాగ ◆ బాగు సాక్షి
గౌతమీ గంగ ముత్యాల ◆ కంఠమాల.

సీ. ఎవ్వాఁడు దాఁచేత ◆ గ్రొవ్వాడి నఖముల
చిదమ భాసాదేవి ◆ జిగుగు ముక్కఁ
గనక మేఖల గ్రుచ్చి ◆ కట్టె నెవ్వాడు లీల
జెఱుగు మై భూషార్క ◆ మెఱుగు బండ్లు
కోరి కెవ్వఁడు పదాం ◆ గుష్ఠభాగంబున
నుడురాజు పొట్టగు ◆ జరుక నూదె
దఱిగె నెవ్వాడు ఖడ్గ ◆ ధారా చలంబున
నగ్ని నాలుక లేదును ◆ సంట గట్టి
మోదె నెవ్వాడు ముప్పది ◆ మూడు కోట్ల
వేలుపులఁ బార బార వె ◆ న్వాఁడఁ దగిలి
యట్టి శ్రీ వీరభద్రుఁడీ ◆ యద్రి మీద
భద్ర కాళియుఁ దానుండు ◆ పద్మ నయన.

గీ. బ్రహ్మ సంవేద్యమాది గా ◆ బట్టి సొంత
మతివ గోదావరీ నదీ ◆ హారమునకు
నడుమ నాయక రత్నమై ◆ నలువు మిగులు
బంచలింగా శ్రయము వీర ◆ భద్ర శిఖరి

— ◆ అగస్త్యుఁడు లక్ష్మిని స్తుతించుట ◆ —

సీ. క్షీరోద కన్యక ◆ శ్రీ మహా లక్ష్మికి
గమలాయ తాక్షికి, ◆ గంబు కంఠి

అఖిల లోకేశ్వరి ♦ కాశికాపుర వాసిని
　　గగన కేతకి పుష్ప ♦ గర్భగౌరి
కరుణా ధరోష్టికి ♦ సముగ కోటీర కిరీట
　　కోటి విటంక సం ♦ ఘాట ఘటిత
తత్నాంకుర ప్రభా ♦ రాజి నీరాజిత
　　శ్రీపాద పద్మ పీ ♦ ఠోపకంఠ
కంబుకుహా నాథు దేవికి ♦ నాది శక్తి
కిందివరకు లోక మాతకు ♦ నిగురు బోడి
కలరు విశ్వాని తల్లికి ♦ బ్రార్థితార్థ
కల్పవల్లికి మ్రొక్కంగ ♦ గంటి మంటి

వ. అని యనంతరంబ.

గీ. చందురుని యందు జ్యోత్స్నవు ♦ చంద్ర వదన
ప్రభవు వానర కిరుసందు ♦ బద్మ నయన
దాహశక్తి వి పూబోడి ♦ దహను నందు
మ్రొక్కెదను నీకుఁ గల్యాణ ♦ మూర్తి లక్ష్మి.

గీ. బ్రహ్మ పుట్టించు మనుచు నా ♦ రాయణుండు
హరుఁడు హరియించు భువనంబు ♦ లవసరమున
నెటు సమకూరు వీరికి ♦ నీ ప్రభావ
మీవు గలుగంగ బట్టి కా ♦ కింను వదన

ఉ. పండితుడాత డాతడు ప్ర ♦ భావ సమగ్ర దతండు శూరుడా
తండు వివేకి యాతడు వ ♦ దాన్యు డతండు సు.శీ కులీనుడా
తండు కళావిదుం డతడు ధన్యు ♦ డతండు మనోజ్ఞమూర్తి
యెవ్వండు భవత్కృపా కలన ♦ వైభవ లక్ష్మికి బాత్ర మిందిరా

చ. [illegible] • [illegible]
గిరి పాలిండ్లు [illegible] • గిలుకుల [illegible]
పాల తెల్పు [illegible] • [illegible]
[illegible] చెప్పు [illegible] • [illegible] యుందిరా

ఉ. ఎవ్వని నేని నీవు కను • నింపుమెయిం జూచిన వాని [illegible]
[illegible] సుతులు • భూపతిగా బ్రజ కల్పకంబుగా
[illegible] • [illegible]
[illegible] ద్వేషులు • [illegible] శ్రీ సతీ.

ఆ. కమల నయన నీవు • కలవోటు సరసంబు
నీవు లేనివోటు • నీరసంబు
కంబు కంఠ నీవు • కలవాఁడు గలవాఁడు
లేనివాఁడు నీవు • లేనివాఁడు.

సీ. పరిపూర్ణ హేమ కుం • భములు హస్తంబుల
ధరియించి యిరువంక • గరులు గొలువ
బలగమ్ము వగించు పద్మ • మహాపద్మ
ముకరాది నిధులు నే • మమున గొలువ
వింజామరలు దాల్చి • వెనుకదిక్కున దేవ
గంధర్వ గుహ్యకాం • గనలు గొలువ
నెలవంకఁ బలువంక • నింద్రాది దివిజులు
సేవాంజలులుఁ మౌళి • జేర్చి కొలువ
భర్మ పంకజ కర్ణికా • భద్రపీఠి
కాగ్రమున నిండు కొలువుండి • యఖిలలోక
రక్షణము సేయునిన్నేను • బ్రస్తుతింతు
వసమ సౌభాగ్య గుణధన్య • యబ్ధికన్య.

— నారదుఁడు వచించిన పురుష లక్షణములు —

గీ. తిర్య గూర్ధ్వంబు గొలువంగ ◆ దేహదృష్టి
యెవ్వనికి రేఖ్య సమరుని ◆ నెవ్వఁ డౌను
మానవుల వాఁడు ధరణి నా ◆ మాన్యుఁ డగుచు
బుద్ధి యోగ్యుఁడు భాగ్యవంతుఁ ◆ డై విభవము కలిగి.

గీ. ముక్కు భుజములు లోచనం ◆ బులును బాను
హానువులునా నైదు దీర్ఘంబు ◆ లగును మేలు
మెడయు జంఘ యుగంబును ◆ మేహనంబు
హ్రస్వములు గాఁగ వాఁడు భా ◆ గ్య నిధి యగును.

గీ. నాభి రంధ్రంబు సత్త్వం ◆ బు స్వరమును
మూఁడు నత్యంత గంభీర ◆ ములుగ వలయు
నంగుళీ దేశ జత్రువ్వ ◆ గంభీ సుబ్బ
పంచకము సూక్ష్మమై యుండు ◆ భాగ్య నిధికి

గీ. కరములును కక్షియును ◆ గళ స్కంధములును
ఫాలమును మోము నున్నది ◆ బడయ వలయు
హస్త రేఖాద్యగంత జ ◆ హ్వ ధరోష్ఠ
తాలు నఖములు గెంపైన ◆ ధన్యుఁడతఁడు

గీ. కటియు వక్షస్థలంబును ◆ నిటల తటము
విస్తృతము లెవ్వనికి వాఁడు ◆ ప్రభుత గాంచు
బదము గోమల మయ్యున ◆ బాణికరిన
మయ్యు నైశ్వర్య మొసగును ◆ మానుభావ

గీ. దాల్ప నెవ్వఁడు భ్రూలతాం ◆ తరమునందు
వర్తులంబైన దక్షిణా ◆ వర్తరేఖ
యాతఁడే కాత పత్రమహా ◆ నట్లుగాఁగ
ధరణి రాజ్యంబు గావించు ◆ తథ్యమనఘ

క. కేశాంశోన్నత రాగాగా నున్గో
పను నంగ్యసుమౌ ద్రవ్యమాన్య ◆ సందయ క్షముల్తై
నిశాలంగాగా నఖాననులై
దివ్యాంగని యూడుగి...ంౌ ◆ సగు సంపదను జలకవన్.

సీ. లింగంబు గ్రస్వమైన ◆ తెన్ను మూత్రము దక్షి
ణావర్తి విస్తృతం ◆ బైనమేలు
మధు గంధమైనను ◆ మాన్య గంధం బైన
సంద్రియాంబు శుభంబు ◆ నియజాలు
గంధ సుగంధంబు ◆ క్రౌంచ దుందుభి ఘోష
గంభీర ముగుట బో ◆ ఖ్య ప్రదంబు
హంసస్వన నినాద ◆ సఘూర మధుచ్ఛాయ
బంగితం బై యుచ్చు ◆ మంగళంబు
నయిదు రేఖలనొసలి వా ◆ డహయుతుండు
భాగ్యనిధి ముప్పదియు రెండు ◆ పండ్ల వాడు
కంబు నిభమైన మెడవాడు ◆ ఖండకీర్తి
నూర్ధ్వ రేఖల పదము వా ◆ డుత్తముండు.

గీ. వాస్త మిరియించి పట్టి ◆ యూపుడు గదసి
యాంగుళులు రంధ్ర హీనంబు ◆ లయ్యెనేని
పతిని కల్యాణ లక్షణా ◆ న్వితుని గాగ
జెప్పె సాముద్రిక జ్ఞాన ◆ సిద్ధ బుద్ధి

శివరాత్రి మహాత్మ్యము

శివరాత్రి మహాత్మ్య మొక శైవ గ్రంథము. శ్రీనాథుం డీ ప్రబంధమును రచించి నట్లుగా నెక్కడను జెప్పుకొని యుండలేదు. ప్రాయశః నిది యాతని కట్టకడపట రచించి యుండునని తోచు చున్నది. ఇద్దానిని ఆంధ్రసాహిత్య పరిషత్తువారు సంపాదించి ప్రకటించు వరకును యీ గ్రంథము యొక్క యునికి యెవ్వరికిని తెలియదు.

ఇపుడు ప్రకటింపబడిన గ్రంథము నాలుగాశ్వాసములు. ఇందు కవి మొదటజెప్ప నుద్దేశించిన సుకుమారోద్భవంబును, శివరాత్రి మహాత్మ్యము అను కథలు ముగిసినవి కాని నాల్గవ యాశ్వాసాంతము నందలి "చిన్నబోయి శివుండేమి చేసె" ను ఆ ప్రశ్న యుండుటచే నింకను గొంత గ్రంథముండవలయు నని తోచు చున్నది.

